




PRGI NO:TGTEL/26/A6501

# జ్యోతి ప్రభంజనం

తెలుగు దిన పత్రిక

సంపుటి:01 సంచిక:25 ఎడిటర్: రాపోలు లింగస్వామి 25-09-2026 శుక్రవారం

Printed/:Rangareddy , Published By: Hyderabad , Nalgonda, Rangareddy, Mahaboobabad, Medak,worangal,Nizamabad, Adilabad,Karimnagar,Kammam, పేజీలు:4 వెల: 2-00


## డిసెంబర్‌లో అమెరికా పర్యటనకు ప్రధాని మోడీ..



న్యూఢిల్లీ: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ డిసెంబర్‌లో అమెరికాలో పర్యటించే అవకాశం ఉంది. డిసెంబర్ 14,15 తేదీల్లో ఫ్లోరిడాలోని మియామిలో జీ-20 నేతల సదస్సును అమెరికా నిర్వహించనుండటంతో సదస్సులో ప్రధాని పాల్గొనే అవకాశం ఉందని తెలుస్తోంది. అయితే అధికారికంగా ఇంకా ఎలాంటి ప్రకటన వెలువడలేదు. ఈ ఏడాది జీ-20 అధ్యక్ష బాధ్యతలను అమెరికా నిర్వహిస్తోంది. సదస్సు సందర్భంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్ ట్రంప్‌తో మోడీ చర్చలు జరిపే అవకాశం ఉందని, అలాగే క్వాడ్ దేశాల సమావేశంలో కూడా పాల్గొంటారని సమాచారం. కాగా, అమెరికా పర్యటన అనంతరం మోడీ కెనడా వెళ్లి ఆ దేశ ప్రధాని మార్క్ కార్నీతో కూడా చర్చలు జరిపే అవకాశం ఉందని చెబుతున్నారు. అమెరికా, కెనడాలతో కొనసాగుతున్న వాణిజ్య చర్చల నేపథ్యంలో ప్రధాని పర్యటన ప్రాధాన్యం సంతరించుకోనుంది. రష్యా చమురు కొనుగోలు దేశాలపై అమెరికా గరిష్టంగా 100 శాతం సుంకాలు విధించే అవకాశాలున్న నేపథ్యంలో ఆదేశంతో భారత్ వాణిజ్య చర్చలు నెమ్మదించాయని, కెనడాతో చర్చలు మాత్రం సానుకూలంగా సాగుతున్నాయని తెలుస్తోంది. ఈ ఏడాది చివరి నాటికి చర్చలు పూర్తయ్యే అవకాశం ఉందని కెనడా వాణిజ్య మంత్రి మానిందర్ సిద్ధూ గతవారంలో ఆశాభావం వ్యక్తం చేశారు. డిసెంబర్‌లో మోడీకి అతిథ్యం ఇచ్చేందుకు ఎదురుచూస్తున్నట్టు కార్నీ ఒక ప్రకటనలో తెలిపారు.

## తెలంగాణ రైతాంగానికి తీరని ద్రోహం చేస్తున్న రేవంత్ సర్కార్

మంచిర్యాల : విద్యుత్ కృత్రిమ కొరత పేరిట తెలంగాణ రైతాంగానికి రేవంత్ రెడ్డి సర్కార్ తీరని ద్రోహం చేస్తున్నారని



బీఆర్ఎస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు ఉమ్మడి ఆదిలాబాద్ బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు ,ఎమ్మెల్యేలు కోవా లక్ష్మి ,అనిల్ యాదవ్ , మాజీ మంత్రి జోగు రామన్న మాజీ ఎమ్మెల్యేలు బాల్క సుమన్ , దుర్గం చిన్నయ్య,కోనేరు కోనప్ప,నాయకులు జాన్సన్ నాయక్, రామకృష్ణారెడ్డి తదితరులు ఎస్‌టీపీపీని సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్‌లో అన్ని సదుపాయాలూ ఉన్నప్పటికీ కావాలనే కాంగ్రెస్ ప్రభుత్వం తక్కువ విద్యుదుత్పత్తి చేస్తోందని మండిపడ్డారు. 24 గంటల కరెంటు ఇస్తే రైతులకు బోనస్ ఇవ్వాల్సి వస్తుందని, పండించిన పంటలను కొనుగోలు చేయాల్సి వస్తుందని విద్యుత్ ఇవ్వడం లేదని ఆరోపించారు. ఇది ప్రకృతి తెచ్చిన కొరత కాదని, కాంగ్రెస్ తెచ్చిన కృత్రిమ విద్యుత్ కొరత అని విమర్శించారు.ప్రభుత్వ ఆదేశాలతోనే చాలా తక్కువ విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నామని ఇంజినీర్లు తెలిపారని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి సర్కార్ ఆనాటి పాత చీకటి రోజులు తీసుకొస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో కరెంటు కోతలతో రైతులు, బీడీ కార్మికులు, ప్రజలంతా తీవ్ర అవస్థలు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. తన గురువు చంద్రబాబు ఆదేశాలు పాటిస్తూ తెలంగాణను రేవంత్ నాశనం చేస్తున్నారని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డికి అవినీతి, అరాచకాలు, దోపిడీ, కమీషన్ల మీద ఉన్న శ్రద్ధ రైతులు, ప్రజలపై లేదని ఆరోపించారు.

## హైదరాబాద్ ఐకాన్ చార్మినార్ నుంచి ఊడిపడిన పెచ్చులు



హైదరాబాద్ ఐకాన్‌గా గుర్తింపు పొందిన చార్మినార్‌కు మెయింటెనెన్స్ పనులు అధ్వానంగా మారాయి. ప్రపంచవ్యాప్తంగా హైదరాబాద్ ఐకాన్‌గా గుర్తింపు పొందిన చార్మినార్ పట్ల పురావస్తు శాఖ నిర్లక్ష్య ధోరణితో చార్మినార్‌కు శాపంగా మారుతున్నది. చార్మినార్ మొదటి అంతస్తు నుంచి మరమ్మతులో ఉన్న పువ్వులు ఊడి కిందపడి పోయాయి. రాత్రి సమయం కావడం వల్ల పర్యాటకులు ఎవరూ లేక పోవడంతో ప్రమాదం తప్పింది. గతంలో ఒక సారి ఊడిపడిన మక్కా మసీదు వైపు పెచ్చులు, మరోసారి ఊడి పడిన భాగ్యలక్ష్మి అమ్మవారి ఆలయం వైపు పెచ్చులు ఊడిపడ్డా యి. ఇప్పుడు మళ్లీ చార్మినార్ పెచ్చులు ఊడిపడడం తోప ర్యాటకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దేశ నలుమూల ల నుంచి పర్యాటకులు వచ్చే చార్మినార్‌పై పురావస్తు శాఖ ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరించడం ఏంటని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## ఒక వికెట్ పడింది, త్వరలో మరికొన్ని వికెట్లు



హైదరాబాద్ : ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ అనర్హతపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన ట్వీట్ చేశారు. ఒక వికెట్ పడిం ది. త్వరలో మరికొన్ని వికెట్లు పడుతాయని జోస్యం చెప్పారు. దానం నాగేందర్ బీఆర్ఎస్ టికెట్‌పై పోటీ చేసి గెలుపొం దిన తరువాత కాంగ్రెస్‌లో చేరడంపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి, బీజేపీ ఎమ్మెల్యే హైకోర్టులో కేసు దాఖలు చేశా రు. పార్టీ ఫిరాయింపుల చట్టం ప్రకారం దానంపై అనర్హత వేయాలని కోర్టును కోరారు. దాదాపు రెండు సంవత్సరాల వరకు ఇరువాదనలు విన్న హైకోర్టు రెండు రోజుల క్రితం దానం నాగేందర్‌పై అనర్హత వేసింది. అనర్హత చెల్లదని సుప్రీంకోర్టులో దానం నాగేందర్ పిటిషన్ వేయగా గురువారం పిటిషన్‌ను పరిశీలిం చింది. ఈ విషయంలో హైకోర్టు ఇచ్చిన తీర్పును సమర్ధించడంతో ఖైరతాబాద్ నియోజకవర్గానికి ఉప ఎన్నిక జరుగనుంది.

## ఫిరాయింపు రాజకీయాలకు చరమగీతం పాడాలి




హైదరాబాద్: తాజా రాజకీయ పరిణామా లు, ముఖ్యంగా ఫిరాయింపుల రాజకీయాలపై కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ చేసిన వ్యాఖ్యలు తెలంగాణ రాజ కీయాల్లో తీవ్ర చర్చనీయాం శంగా మారాయి. ఒక పార్టీ గుర్తుపై గెలిచి,మరో పార్టీలోకి ఫిరాయించడం నైతిక తకే మచ్చ అని ఆయన మండి పడ్డారు. సుప్రీంకోర్టు తీర్పు వెలువడి నప్పటికీ కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల నేతలకు సిగ్గు రాలేదని, ఆయారామ్,గయా రామ్ సం స్కృతిని ప్రోత్సహిస్తూ ప్రజాస్వా మ్యాన్ని అపహాస్యం చేస్తున్నా రని ధ్వజ మెత్తారు. దానం నాగేందర్ వ్యవహారంలో వాస్తవాలను కప్పిపుచ్చి కొన్ని మీడియా సంస్థలు తీర్పు ను వక్రీకరిస్తున్నాయని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫిరా యింపుల రాజకీయాలను సమర్థిస్తూ ఎవరికి వారే తమ విజయంగా చెప్పుకోవడం వారి అవ కాశవాద రాజకీయాలకు నిదర్శ నమని, ఈ తీర్పు ఆ రెండు పార్టీలకు చెంపపెట్టు వంటిదని స్ప ష్టం చేశారు. ఈ అనైతిక రాజ కీయాలకు చరమగీతం పాడాల్సిన సమయం ఆసన్నమైం దని బండి సంజయ్ పిలుపునిచ్చారు. ఖైరతాబాద్‌లో ఉప ఎన్నిక అనివార్యమని, నైతికతను మంటకలి పిన కాంగ్రెస్, బీఆ ర్ఎస్ పార్టీలకు ఆ ఎన్నికల్లో పో టీ చేసే అర్హతే లేదని తేల్చిచె ప్పారు. హిందూ బంధువులు, ప్రజలంతా ఏకమై ఫిరాయింపు లను ప్రోత్సహిస్తున్న ఈ రెండు పార్టీలను రాజకీయంగా నిమజ్జనం చేయాలని పిలుపునిచ్చారు. భవిష్యత్తులో ఏ రాజకీయ పార్టీ కూడా ఇలాంటి అనైతిక చర్యల కుపాల్పడకుండా ప్రజలే గట్టి గు ణపాఠం చెప్పాలని, ఈ ఎన్ని కల ద్వారా అలాంటిబలమైన సంకేతా లను పంపాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## మహా గణపతి మునిగేలా చర్యలు

హైదరాబాద్ సిటీ: హుస్సేన్‌సాగర్‌లో ఖైరతాబాద్ మహా గణపతి పూర్తిస్థాయిలో మునిగేందుకు వీలుగా హెచ్ఎండీఏ అధికారులు చర్యలు చేపట్టారు. బడా గణేశ్ నిమజ్జనం చేసే హుస్సేన్‌సాగర్‌లోని ఎన్టీఆర్ మార్గ్ వైపు 25 అడుగుల లోతు పూడిక తీశారు. దాదాపు 30అడుగుల వెడల్పు 80అడుగుల పొడవుతో హుస్సేన్‌సాగర్‌లో పూడికతీసి మహా గణనాథుడు పూర్తిస్థాయిలో మునిగేలా చర్యలు తీసుకున్నారు.







# సంపాదకీయం

## జూరాల రైతన్నా..

అసలు సమస్యలను మరుగున పెడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన అపసవ్య దిశగా సాగుతున్నది. ముఖ్యమంత్రి ఆదేశించారని ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు కలిసి రెవెన్యూ,మున్సిపల్ సిబ్బంది మాదిరిగా భూరికార్డులను పట్టుకుని ఊర్ల మీదికొస్తున్నారు. ఇన్నేండ్లుగా పంటలు తీసుకుంటున్న భూములు ఇప్పుడు 'మీ సొంతం కాదు' అంటూ రైతులను బెంబేలెత్తిస్తూ వారిని తహసీల్ కార్యాలయాల చుట్టూ తిప్పుతున్నారు. ఇదేదో కొంపముంచేలా ఉందని గ్రహించిన రెవెన్యూ మంత్రి..దళిత, గిరిజనుల భూములకు ఎలాంటి ఢోకా లేదని భరోసా ఇస్తున్నా ప్రజలకు మాత్రం నమ్మకం కలుగడం లేదు.భూముల పరిస్థితి ఇలా ఉంటే, పంటల దుస్థితి మరోలా ఉన్నది. కష్టకాలంలో వర్షపు నీటిని కాపాడకుండా, వాటిని పక్క రాష్ట్రానికి అప్పజెప్పి తప్పులు మాత్రం గత సర్కార్‌పై మోపుతున్నారు ప్రస్తుత పాలకులు.ఎల్ నినోనుఎదుర్కొనేందుకు ఎలాంటి ప్రణాళికాబద్ధమైన ఆలోచనలు లేకుండా ప్రజల బాగోగులను గాలికి వదిలేశారు.అయితే ఈ తరహా అడ్డగోలు పాలనను ప్రజలు చూస్తూ ఊరుకోరు. ఎక్కడో ఓ చోట తిరుగుబాటు బావుటా లేవక తప్పదు. ఆ పనిని ఇప్పుడు జోగులాంబ గద్వాల జిల్లా జూరాల రైతులు ఎత్తుకున్నారు. ఎన్నింటికో సర్దుకుపోయే రైతులు సాధారణంగా కోపోద్రిక్తులు కారు. ఒకవేళ కోపోద్రిక్తులైతే వారి ఆగ్రహానికి దిగిరాని వానే ఉండరు. కరువుకాలంలో కూడా శిస్తు మాఫీ చేయని ఆంగ్లేయులను ఎదిరించిన చరిత్ర వారిది.కేంద్రంలో అయిదేండ్ల క్రితం మూడు వివాదాస్పద వ్యవసాయ చట్టాలను వెనక్కి మళ్లించిన ఢిల్లీ రైతులఆందోళన చరిత్రాత్మకమైనది.ఏ రాజకీయ జెండా లేకుండా తమకు తాముగా రంగంలోకి దిగి విజయాలు సాధించడం రైతులకు బాగా తెలుసు. ఇదే ఫలితాన్ని జూరాల ప్రాజెక్టు కింద సాగు చేస్తున్నరైతులు తమ పట్టుదలతో సాధించారు. నీళ్లు ఇవ్వడం కుదురదని ఖరాఖండీగా చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మెడలు వంచి తమ దారిలోకి తెచ్చుకున్నారు. దుష్టబుద్ధితో వర్షపు నీటిని సముద్రంపాలు చేసిన రాష్ట్ర సర్కార్ ప్రస్తుతం ప్రాజెక్టులో మిగిలి ఉన్న నీటిని కూడా ఇవ్వకుండా అడ్డం పడడాన్ని రైతులు సహించలేకపోయారు.ఎల్ నినో ప్రభావంతో రాష్ట్రంలో ఇప్పటికే నీటికి కటకట ఎదురవుతున్నది. రాబోయే రోజుల్లో ఇది మరింత తీవ్రం కావచ్చు.జూరాల డ్యామ్‌లోని నీటిని పంటలకు వినియోగిస్తే తాగునీటి సమస్య తలెత్తుతుందనేది ప్రభుత్వ వాదన.ఇదే విషయాన్నే పలువురు మంత్రులు మీటింగులు పెట్టి వల్లించారు. కానీ రైతుల ప్రశ్న ఒక్కటే..నారు అలికేప్పుడు, నాట్లు వేసిన వరి ఏపుగా పెరిగేప్పుడు నీటిని అందించి, పంట చేతికొచ్చే సమయంలో నీరు ఇవ్వబోమని అనడం ఎంత అన్యాయమని నిలదీస్తున్నారు.లక్షలాది రూపాయల కష్టం పోసి పంటలకు పెట్టిన పెట్టుబడి నష్టాన్ని ఎవరు భర్తీ చేస్తారని రైతులు సూటిగా ప్రశ్నిస్తున్నారు. కర్షకులు అడిగే ప్రశ్నలకు ప్రభుత్వం వద్ద సరైన జవాబు లేదు. పాలకులు చెప్పే సమాధానాలు రైతులను కాపాడలేవు. ఇది ఒకరిద్దరు రైతుల సమస్య కానేకాదు.అందుకే జూరాల రైతులు తెగించి ముందుకొచ్చారు. పోలీసులను ఎదిరించి మరీ తమ పంట పొలాలకు నీళ్లను వదులుకున్నారు. కృష్ణా నదిపై నిర్మించిన జూరాల ప్రాజెక్టు ఆయకట్టు కింద సుమారు లక్ష ఎకరాల సాగు భూమి ఉన్నది. ఒక ఎకరా పంటకు పెట్టుబడి సుమారు రూ.20 వేలు అని లెక్క వేసుకున్నా రైతులసొమ్ము దాదాపు రూ.200కోట్లు ఇప్పటికే ఖర్చు అయినట్టుగానే భావించాలి.జూరాల ఎగువ ప్రాంతంలో ఈ ఏడాది జూలైలో కురిసిన వర్షాల వల్ల ప్రాజెక్టు పూర్తిగా నిండింది. కుడి, ఎడమ కాలువలనుంచి నీరు విడుదల చేయడంవల్ల రైతులు సాగు పనులు ఆరంభించారు. వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో సుమారు 10టీఎంసీల కెపాసిటీ ఉన్నజూరాలప్రాజెక్టులో ప్రస్తుత నీటి నిలువ 7 టీఎంసీల దిగువకు పడిపోయింది. ఇదిలావుండగా, పాత మహబూబ్‌నగర్‌జిల్లాకు విద్యుత్తు ఉత్పత్తి,సాగు,తాగు నీరు అందించే ఈ ప్రాజెక్టులోని ప్రస్తుత నీటిని కేవలం తాగునీటి సరఫరాకు వినియోగించాలని ప్రభుత్వం సంకల్పించింది. రైతుల పంటల విషయంలో మాత్రం సర్కార్ ఎలాంటి ఆలోచన చేయలేదు. తమ మాటకు కట్టుబడి రైతులు తమకు తాముగానే పంట నష్టానికి సిద్ధపడతారని ప్రభుత్వంగుడ్డిగా అనుకున్నది.ఆయా జిల్లాల మంత్రులు,ఎమ్మెల్యేలు రైతులను ఒప్పించే బాధ్యతనుకూడా తీసుకున్నారు. అయితే రైతులు మాత్రం ప్రభుత్వం కంటే తమకు పంటలే ముఖ్యమని స్వయంగావెళ్లి ప్రాజెక్టు నుంచినీటిని విడుదల చేసుకున్నారు.విపక్ష నేతలను హౌస్ అరెస్టు లేదా మార్గమధ్యంలో పట్టుకుని ఎక్కడో దూరాన వదిలేసిన పోలీసులు రైతుల ముందు చేష్టలుడిగి నిలబడిపోక తప్పలేదు. రైతులను అడ్డగించినా, అరెస్టులు చేసినా పరిస్థితులు అదుపు తప్పేలా ఉన్నాయని గ్రహించిన ప్రభుత్వం ఇప్పుడు తనరూటు మార్చుకున్నది.పొరుగున ఉన్న కర్ణాటక రాష్ట్రంలో కూడా కాంగ్రెస్ అధికారంలో ఉన్నది.ఆ రాష్ట్రం నుంచి నీళ్లు రప్పించుకుని తెలంగాణ రైతుల పంటలను కాపాడవచ్చుననే కనీస ఆలోచన కూడా మన ప్రభుత్వ పెద్దలకు రాలేదు. రైతులు మొండిధైర్యంతో నీళ్లు పారించుకున్నాక మన మంత్రులు కర్ణాటక ప్రభుత్వాన్ని సంప్రదించడం మొదలుపెట్టారు. ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రుల ఫోన్ సంభాషణలో ఈ సమస్య ఎట్టకేలకు ఒక కొలిక్కి వచ్చింది. ఇక పంటలకు ఢోకా లేకపోగా, కర్ణాటక సర్కార్ ఇచ్చే నీటితో తాగునీటి ఎద్దడి కూడా తీరవచ్చు.సాధారణ రైతులు ఇలా ప్రభుత్వం కండ్లు తెరిపించడం విశేషం. రైతుల విజయాన్ని పొగడుతూ.. వారు ఎంచుకున్న బాట రాష్ట్రంలోని మిగతా బాధిత వర్గాలకు కూడా స్ఫూర్తిగా పనికొస్తుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు.

# భక్తి, భద్రత, బాధ్యతతో గణనాథుడి నిమజ్జనాన్ని విజయవంతం చేద్దాం



సరూర్‌నగర్, జ్యోతి ప్రభంజనం, సెప్టెంబర్ 24:గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని భక్తి, భద్రత, బాధ్యతతో విజయవంతంగా నిర్వహించాలని ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. సరూర్‌నగర్ కట్ట వద్ద జరగనున్న గణేష్ నిమజ్జనానికి సంబంధించి కొనసాగుతున్న ఏర్పాట్లను ఆయన అధికారులతో కలిసి పరిశీలించారు.నిమజ్జనానికి భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. భక్తులకు అవసరమైన మౌలిక సదుపాయాలతో పాటు ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్, తాగునీరు, విద్యుత్, పారిశుధ్యం తదితర ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. నిమజ్జన ప్రక్రియ సజావుగా, ప్రశాంతంగా జరిగేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. గణనాథుడి నిమజ్జనానికి వచ్చే భక్తులు అధికారులకు సహకరిస్తూ భక్తి, భద్రత, బాధ్యతతో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎల్‌బీనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్, ఈఈ కార్తీక్, బీఆర్ఎస్ నాయకులు గండికోట శ్రీనాథ్, కోమల్ తదితరులు పాల్గొన్నారు.

# నిజమైన బంధం



బంధంలో ఉండకూడనిది నిర్లక్ష్యం? ఉండవలసినది నమ్మకం?
ఇవ్వవలసినది సమయం? ఇవ్వకూడనివి మనసుకు బాధలు?
పుచ్చుకోవలసినవి ఆప్యాయతలు? ఇచ్చుకోవలసినవి స్వచ్ఛమైన ప్రేమలు?
చెప్పకూడనివి అబద్ధాలు? చెప్పుకోవలసినవి మధురమైన జ్ఞాపకాలు?
పెంచుకోవలసినవి బంధాలు? పెంచుకోకూడనివి మనసుల మధ్య దూరాలు?
ఎప్పుడూ ఉండవలసినవి నవ్వులు? కళ్లలో మెరుస్తూ ఉండాలి ఆనందం?
బంధం అంటే కేవలం కలిసి ఉండటం కాదు? మనసుతో మనసును కలపడం?
మాటలకన్నా ముందే ఎదుటివారి మౌనాన్ని అర్థం చేసుకోవడం?సంతోషంలో తోడుగా నవ్వడం?
కష్టాల్లో నీడలా నిలవడం?కన్నీటి చుక్క జారకముందే ఆ బాధను గుండెతో గమనించడం?
నమ్మకం అనే పునాదిపై ప్రేమ అనే ఇంటిని నిర్మించడం?
ఆప్యాయత అనే వెలుగుతో ఆ ఇంటిని నిత్యం ప్రకాశింపజేయడం?
సమయం కేటాయించని బంధం? నీరు లేని మొక్కలా వాడిపోతుంది?
నిర్లక్ష్యం చేరిన చోట? అనుబంధం మెల్లగా దూరమవుతుంది?
ఒక చిన్న పలకరింపు కూడా? పెద్ద ప్రేమకు చిరునామా అవుతుంది?
ఒక చిన్న చిరునవ్వు కూడా? అలసిన మనసుకు ఓదార్పవుతుంది?
మనసులను గాయపరిచే మాటలకంటే? మౌనమైన ప్రేమే మేలని గుర్తించాలి?
కోపం క్షణికమే? కానీ ఆ కోపంలో పలికిన మాటలు శాశ్వత గాయాలవుతాయి?
అందుకే బంధాలను గెలవాలి? వాదనలను కాదు?
మనుషులను కాపాడాలి? మనసుల మధ్య ప్రేమను నిలబెట్టాలి?
క్షమించడం బలహీనత కాదు? బంధాన్ని కాపాడే గొప్ప బలం?
అర్థం చేసుకోవడం ఒక గుణం కాదు? నిజమైన ప్రేమకు ప్రతిరూపం?
ప్రతి కలయిక ఒక మధుర జ్ఞాపకంగా మిగలాలి?ప్రతి మాట ఒక ఆత్మీయతగా?
ప్రతి క్షణం ఒక అనుభూతిగా మారాలి?బంధం భారంగా అనిపించకూడదు?
భరోసాగా అనిపించాలి?ఒంటరిగా ఉన్నప్పటికీ?
"నేనున్నాను" అనే నమ్మకం తోడుండాలి?దూరాలు ఎంత పెరిగినా?
హృదయాల మధ్య అనుబంధం తగ్గకూడదు?ప్రేమ ఉన్న చోట అసూయకు కాదు?
ఆప్యాయతకు చోటుండాలి?ప్రతి హృదయంలో నమ్మకం?
ప్రతి జీవితంలో ప్రేమ? ప్రతి పెదవిపై చిరునవ్వు ఉండాలి?
అందరూ నవ్వుతూ? నవ్విస్తూ?
ఆనందంగా, ఆప్యాయంగా? ఎప్పటికీ కలిసి ఉండాలి.

రచన : కె.మురళీమోహన్ రాజు, నెల్లూరు.చరవాణి : 9866179385

# సమస్యల నిలయంగా సీజన్ హాస్పిటల్




### 9 నెలలుగా జీతాలు అందడం లేదంటూ కార్మికుల ధర్నా

హైదరాబాద్, జ్యోతి ప్రభంజనం, సెప్టెంబర్ 24:బాగంబర్‌పేట్ బతుకమ్మ కుంట వైభవ్‌నగర్ కాలనీలోని ప్రైవేటు సీజన్ హాస్పిటల్‌లో పనిచేస్తున్న నర్సులు,ఆయాలు,డాక్టర్లు, రిసెప్షనిస్టులకు తొమ్మిది నెలలుగా జీతాలు చెల్లించడం లేదని ఆరోపిస్తూ కార్మికులు సీఐటీయూ నాయకుల ఆధ్వర్యంలో గురువారం ధర్నా నిర్వహించారు. జీతాలు చెల్లించకుండా యాజమాన్యం తమను ఇబ్బందులకు గురిచేస్తోందని కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సీఐటీయూ నగర అధ్యక్షులు ఎం.దశరథ్,నగర ఉపాధ్యక్షులు జి.రాములు మాట్లాడుతూ నగరంలోని ప్రైవేటు ఆసుపత్రుల్లో కార్మికుల సమస్యలను యాజమాన్యాలు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. సంవత్సరాలుగా ఆసుపత్రుల్లో సేవలందిస్తున్న ఉద్యోగులకు నెలల తరబడి జీతాలు చెల్లించకపోవడం వల్ల వారు తీవ్రఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.ఇళ్ల అద్దెలు,నిత్యావసర వస్తువుల ధరలు, పిల్లల పాఠశాల ఫీజులు, పండుగల ఖర్చులతో కుటుంబాలను నెట్టుకొస్తున్న కార్మికులకు పనిచేసిన జీతాలు సకాలంలోఅందకపోవడంతో అప్పుల పాలయ్యే పరిస్థితి ఏర్పడిందన్నారు. జీతాల బకాయిలను వెంటనే చెల్లించాలని వారు డిమాండ్‌చేశారు.ధర్నా నేపథ్యంలో సీజన్ హాస్పిటల్ ఎండీదేవేందర్ రెడ్డి స్పందిస్తూ జీతాల చెల్లింపులో ఆసుపత్రి యాజమాన్యం వైపు నుంచి పొరపాటు జరిగిందని,వారం రోజుల సమయం ఇస్తే కార్మికులకుపెండింగ్‌లో ఉన్న జీతాలనుపూర్తిగా చెల్లిస్తామని హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు.దీంతో కార్మికులు ఆందోళనను తాత్కాలికంగా విరమించారు.అయితే ఇచ్చిన గడువులోగా జీతాలు చెల్లించకపోతే ఆసుపత్రిలో పనిచేస్తున్న కార్మికుల అందరితో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టి హాస్పిటల్ ముట్టడి చేస్తామని సీఐటీయూ నాయకులు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ సౌత్ జిల్లా అధ్యక్షురాలు ఎం.డి. మీనా, సీఐటీయూ నగర నాయకులు ఎం. మహేందర్, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి సుబ్బారావు, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు నాగేంద్ర, కార్మికులు రాంబాబు, బిందు, ప్రశాంత్, సోఫియా తదితరులు పాల్గొన్నారు.

# గణనాథుడి ఆశీస్సులు అందరికీ ఉండాలి

### ఐఎస్ సదన్ డివిజన్‌లో గణేష్ మండపాల సందర్శన

ఐఎస్ సదన్, జ్యోతి ప్రభంజనం,సెప్టెంబర్ 24:యాకుత్‌పురా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి, కాంటెస్టెడ్ ఎమ్మెల్యే సామ సుందర్‌రెడ్డి ఆధ్వర్యంలో, ఐఎస్ సదన్ డివిజన్ మాజీ కార్పొరేటర్



సామ స్వప్న సుందర్‌రెడ్డి సింగరేణి కాలనీ, ఖాజాబాగ్, లక్ష్మీనగర్ కాలనీల్లో ఏర్పాటు చేసిన గణేష్ మండపాలను సందర్శించారు.ఈ సందర్భంగా గణేష్ విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గణనాథుడి ఆశీస్సులు అందరికీ ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,కాలనీ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# సాగర్ కాంప్లెక్స్ లో శ్రీరస్తు శుభమస్తు నూతన బ్రాంచ్ ప్రారంభం

ఎల్‌బీనగర్,జ్యోతి ప్రభంజనం,ప్రతినిధి, సెప్టెంబర్ 24:బీ.ఎన్.రెడ్డి



నగర్‌లోని 24:సాగర్ కాంప్లెక్స్ వద్ద శ్రీరస్తు శుభమస్తు నూతన బ్రాంచ్ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.



ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సినీ హీరోయిన్ నిధి అగర్వాల్, ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, కమలా సుధీర్ రెడ్డి హాజరై నిర్వాహకులతో కలిసి నూతన బ్రాంచ్‌ను ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన సేవలు, మెరుగైన ఉత్పత్తులను అందిస్తూ వ్యాపార రంగంలో శ్రీరస్తు శుభమస్తు మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. నూతన బ్రాంచ్ ద్వారా బీ.ఎన్.రెడ్డి నగర్ పరిసర ప్రాంతాల ప్రజలకు మరింత సౌకర్యం అందుబాటులోకి రావడం అభినందనీయమన్నారు.కార్యక్రమంలో శ్రీరస్తు శుభమస్తు నిర్వాహకులు, సిబ్బంది, స్థానిక ప్రముఖులు, అభిమానులు, వినియోగదారులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ రామాంజనేయ యూత్ అసోసియేషన్ వినాయక మండపంలో ప్రత్యేక పూజలు

హైదరాబాద్,జ్యోతి ప్రభంజనం, సెప్టెంబర్ 24: సింగరేణి కాలనీలోని శ్రీ రామాంజనేయ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపాన్ని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు



జంగం మధుకర్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు అమర్నాథ్ రెడ్డి, సీనియర్ నాయకులు, ఓబీసీ మోర్చా నాయకులు సురేష్, సరస్వతి డివిజన్ అధ్యక్షులు బాలు సందర్శించారు.ఈ సందర్భంగా గణనాథుని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. విఘ్నేశ్వరునికి భక్తిశ్రద్ధలతో పూజలు చేసి, ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం నిర్వాహకులతో కలిసి ఉత్సవాల ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో యూత్ అసోసియేషన్ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# విజయకృష్ణ మల్టీస్పెషాల్టి ఆసుపత్రిలో అన్ని రకాల ఉద్యోగుల ఆరోగ్య పథకం అమలు

### అన్ని రకాల ఇన్సూరెన్స్ కంపెనీల క్యాష్ లెస్ వైద్య సదుపాయాలు

సూర్యాపేట :సూర్యాపేట లో గత 30 సంవత్సరాలుగా వైద్య రంగంలో అన్ని రకాల సౌకర్యాలతో కూడిన సేవలను ప్రజలకు అందిస్తున్న శ్రీ విజయ కృష్ణ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి మరింతగా తమ వైద్య సేవలను విస్తరించింది. ఇప్పటికే ఉన్న ప్రభుత్వ ఉద్యోగుల ఆరోగ్య పథకం, ఆరోగ్యశ్రీ, జర్నలిస్టుల ఆరోగ్య పథకం తదితర సేవలు ప్రజలకు అందించడంలో భాగంగా తాజాగా తెలంగాణ ప్రభుత్వం కొత్త ఉద్యోగుల ఆరోగ్య పథకం విభాగం కింద ప్రభుత్వ ఆసుపత్రులకు అనుమతులు ఇచ్చిన విధంగానే సూర్యాపేట విజయ కృష్ణ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రికి కూడా అనుమతి ఇచ్చిందని నిర్వాహకులు, సీనియర్ డాక్టర్లు డాక్టర్ రామకృష్ణ విజయలక్ష్మి లు గురువారం వివరించారు.



వివిధ రకాల వైద్య సమస్యలతో బాధపడుతున్న ప్రజలకు ఆరోగ్యశ్రీ పథకంతో పాటు, విలేకరులకు జే హెచ్ ఎస్ (జర్నలిస్ట్ హెల్త్ స్కీమ్) ప్రభుత్వ ఉద్యోగులకు ఈ హెచ్ ఎస్ (ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్) విభాగాల కింద ఆధునిక సాంకేతికతతో వైద్య రంగంలో వచ్చిన విప్లవాత్మక మార్పులకు అనుగుణంగా టెక్నాలజీని ఉపయోగించుకుని హైదరాబాదు స్థాయిలో లభించే శస్త్ర చికిత్సలను సూర్యాపేటలోనే అనుభవం గల సీనియర్ వైద్యుల ద్వారా అందిస్తున్నామని వారు తెలిపారు. ప్రభుత్వ పథకాల ద్వారా మాత్రమే కాకుండా స్టార్ హెల్త్, ఎస్బిఐ జనరల్ ఇన్సూరెన్స్, నేషనల్ ఇన్సూరెన్స్, టాటా ఏఐజి, రిలయన్స్ జనరల్, ఓరియంటల్ ఇన్సూరెన్స్, ఆదిత్య బిర్లా ఇన్సూరెన్స్, ఐసిఐసిఐ లాంబార్డ్, రాయల్ సుందరం ఇన్సూరెన్స్, చోళ మండలం ఇన్సూరెన్స్, ది న్యూ ఇండియా ఇన్సూరెన్స్, యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ లతో పాటు మొత్తం 38 రకాల ఇన్సూరెన్స్ కంపెనీల ఇన్సూరెన్స్ కలిగి ఉన్న వారికి క్యాష్ లెస్ వైద్య సౌకర్యం అందిస్తున్నట్టు, విజయకృష్ణ మల్టీస్పెషల్టి హాస్పిటల్ లో ఆధునిక టెక్నాలజీ అందిస్తున్న వైద్య సేవలను ప్రజలు వినియోగించుకోవాలని డాక్టర్ రామకృష్ణ, విజయలక్ష్మి లు కోరారు.

# యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ వద్ద ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ఘాటు కౌంటర్

దామచర్ల : యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ వేదికగా నల్గొండ జిల్లా రాజకీయాలు వేడెక్కాయిమాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి నిర్వహించిన ప్రెస్ మీట్‌కు కౌంటర్‌గా మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి దామరచర్ల మండలం వీర్లపాలెంలోని యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ వద్ద కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి భారీ ప్రెస్ మీట్ నిర్వహించారుఈ సందర్భంగా ×ఎమ్మెల్యే మాట్లాడుతూగత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ నిర్మాణంలో బినామీ కాంట్రాక్టులు, కమిషన్ల పేరుతో కోట్ల రూపాయల అవినీతి జరిగిందని ఆరోపించారుకాళేశ్వరం ప్రాజెక్టు కేటీఆర్ కుటుంబానికి ఏటీఎంగా మారితే.. యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావులకు ఏటీఎంలా మారింది అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. బొగ్గు అందుబాటులో లేని ప్రాంతంలో కేవలం కమిషన్ల కోసమే పవర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేశారని, దూర ప్రాంతాల నుంచి బొగ్గును తరలించడం వల్ల ప్లాంట్‌పై అదనపు ఆర్థిక భారం పడుతోందని ఎమ్మెల్యే ఆరోపించారు. అభివృద్ధి పేరుతో పార్టీ ఫిరాయింపులకు పాల్పడి, పవర్ ప్లాంట్ నిర్మాణంలో కమిషన్లు దండుకున్నారని విమర్శించారు. అదేవిధంగా పవర్ ప్లాంట్ కోసం భూములు కోల్పోయిన భూనిర్వాసితులకు అన్యాయం జరిగిందని, స్థానిక భూ నిర్వాసితుల ప్రయోజనాలను పక్కనపెట్టి బీఆర్ఎస్ నాయకుల కుటుంబ సభ్యులకు ఉద్యోగాలు ఇప్పించుకున్నారని ఆరోపించారు. గతంలో అవినీతికి పాల్పడ్డారని మేము ఆరోపిస్తున్న వ్యక్తులు ఇప్పుడు ఏ ముఖం పెట్టుకొని పవర్ ప్లాంట్ సందర్శనకు వచ్చారని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ పనులను యుద్ధ ప్రాతిపదికన



ముందుకు తీసుకెళ్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. నిర్మాణంలో ఉన్న నాలుగు యూనిట్లను పూర్తి చేసి విద్యుత్ ఉత్పత్తి ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని త్వరలో ఐదో యూనిట్‌ను కూడా ప్రారంభించే దిశగా కృషి చేస్తామనిస్పష్టం చేశారు. పవర్ ప్లాంట్ కోసం భూములు కోల్పోయిన భూనిర్వాసితులకు అండగా నిలిచి, వారికి న్యాయం జరిగేలా, అర్హత మేరకు ఉద్యోగాలు లభించేలా తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నేను ఎవరికీ భయపడను. ప్రజల కోసం, నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం పోరాడుతాను. గతంలో జరిగిన అవినీతి, అక్రమాలను ప్రజల ముందుకు తీసుకువస్తాం అని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేస్తే జీతంలో 15-శాతం కోత తప్పదు

### జిల్లాలో ఘనంగా అంతర్జాతీయ వయోవృద్ధుల వారోత్సవాలు
### కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

సూర్యాపేట మున్సిపాలి కేంద్రంలోసమాజానికి, కుటుంబానికి మార్గదర్శకులైన వయోవృద్ధులను గౌరవించి, వారిని కంటికి రెప్పలా కాపాడుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పిలుపునిచ్చారు. అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం



సందర్భంగా జిల్లాలో సెప్టెంబర్ 24 నుంచి అక్టోబర్ 1 వరకు వారం రోజుల పాటు నిర్వహించే వయోవృద్ధుల వారోత్సవాల గోడ పత్రికను గురువారం కలెక్టరేట్‌లోని వీసీ ఛాంబర్‌లో కలెక్టర్ ఆవిష్కరించారు. మహిళా, శిశు, దివ్యాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్లతో ఆయన ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులను వృద్ధాశ్రమాలకు పంపకుండా, ఇంట్లోనే ఉంచుకొని ప్రేమగా చూసుకోవాలని కుటుంబ సభ్యులకు హితవు పలికారు. వృద్ధుల రక్షణ, ఆర్థిక భద్రత కోసం ప్రభుత్వం తీసుకొచ్చిన తెలంగాణ ఎంప్లాయీస్ అకౌంటబిలిటీ అండ్ మానిటరింగ్ ఆఫ్ పేరెంటల్ సపోర్ట్ చట్టం గురించి వివరించారు. తల్లిదండ్రులను సరిగా చూసుకోకుండా నిర్లక్ష్యం చేసే పిల్లల స్థూల వేతనం నుంచి నేరుగా 15 శాతం లేదా గరిష్టంగా రూ.10 వేల వరకు కట్ చేసి, తల్లిదండ్రుల ఖాతాకు జమ చేసేలా కఠిన నిబంధనలు ఉన్నాయని స్పష్టం చేశారు. వృద్ధుల హక్కులు, చట్టాలపై విస్తృత అవగాహన కల్పించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రజావాణిలో వృద్ధుల నుంచి వచ్చే ఫిర్యాదులను తక్షణమే పరిశీలించి, చట్టప్రకారం న్యాయం చేస్తున్నామన్నారు. సీనియర్ సిటిజన్లకు ఎలాంటి సమస్యలు, ఇబ్బందులు ఎదురైనా ప్రభుత్వం కేటాయించిన ఉచిత టోల్‌ఫ్రీ నంబర్ 14567 కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చని సూచించారు. వారం రోజుల పాటు కార్యక్రమాలుసెప్టెంబర్ 24: వృద్ధుల శ్రేయస్సు, సాధికారత వారోత్సవాల ప్రారంభం, పోస్టర్ల ఆవిష్కరణ. సెప్టెంబర్ 25: వృద్ధుల ఆరోగ్య, సంరక్షణ దినోత్సవం ? వృద్ధాశ్రమాలలో వినోద కార్యక్రమాలు, ఇండోర్ ఆటలు. సెప్టెంబర్ 26: వృద్ధాశ్రమాల సామర్థ్య పెంపు ? సిబ్బందికి కనీస ప్రమాణాలు, సంరక్షణపై శిక్షణ మరియు తనిఖీలు. సెప్టెంబర్ 28: సైబర్ భద్రత, డిజిటల్ అక్షరాస్యత ? వృద్ధులపై వేధింపులు, మోసాలు, దోపిడీల నివారణపై అవగాహన. సెప్టెంబర్ 29: తరాల మధ్య అనుబంధం ? పాఠశాలల్లో విద్యార్థులు, వారి తాతా-బామ్మలతో కలిసి ఆత్మీయ కలయికలు. సెప్టెంబర్ 30: యాక్టివ్ ఏజింగ్, వెల్‌నెస్ మరియు ఇంటర్-జనరేషనల్ వాకథాన్. అక్టోబర్ 01: జిల్లా కేంద్రంలో అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం ముగింపు వేడుకలు ఘనంగా నిర్వహణ. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి కె.నరసింహారావు, జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, జిల్లా కమిటీ సభ్యులు సీతారామయ్య, జి.విద్యాసాగర్, ఎస్డీ హమీద్ ఖాన్, ఇరిగే కోటేశ్వరి, గజ్జల కృష్ణారెడ్డి, వినోద్ కుమార్, ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

# యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ వద్ద బీఆర్ఎస్ భారీ ధర్నా

దామరచర్ల .. మిర్యాలగూడ నియోజకవర్గ రైతులకు వ్యవసాయ విద్యుత్ సరఫరాలో కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న తీరును నిరసిస్తూ, రెండు పంటలకు సాగునీరు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు, మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి సూచనతో మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు ఆధ్వర్యంలో గురువారం యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు మిర్యాలగూడ నియోజకవర్గం నుంచి పెద్ద సంఖ్యలో రైతులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తరలివచ్చారు. రాష్ట్రంలో విద్యుత్, సాగునీటి సమస్యలపై బీఆర్ఎస్ ఇప్పటికే ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తోంది. ధర్నా అనంతరం బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ లోపలికి వెళ్లేందుకు ప్రయత్నించగా పోలీసులు వారిని అడ్డుకున్నారు. భారీగా పోలీసు బలగాలను మోహరించి బారికేడ్లు ఏర్పాటు చేసి బీఆర్ఎస్ శ్రేణులను ఎక్కడికక్కడ నిలువరించారు. మొదట మాజీ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి ప్లాంటు లోపలి వెళ్లి సి. ఈ ని కలిసి ఎంత ఉత్పత్తి అవుతుంది తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులకు అవసరమైన సమయంలో విద్యుత్ సరఫరా చేయడంతో పాటు, సాగుకు అవసరమైన నీటిని విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం ఉన్నప్పటికీ రైతులకు సరిపడా విద్యుత్ అందడం లేదని ఆరోపించారు. ఆనాడు మా హయంలో అందరికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని చెప్పమని కాని ఈ



కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగాలను ఆంధ్రా వ్యక్తులకు అమ్ముకుంటున్నారని తెలిపారు. నల్లమోతు భాస్కర్ రావు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ఇక్కడ 4 వేల మెగావాట్ల విద్యుత్ కేంద్రం ఏర్పాటు చేస్తే చేతకాని కాంగ్రెస్ ప్రభుత్వం బొగ్గు సరఫరా చేయకుండా అమ్ముకొని విద్యుత్ ఉత్పాదనలో ఆటంకం కల్పిస్తున్నారని తెలిపారు రైతులకు సాగు సమయంలో నిరంతర విద్యుత్ సరఫరా చేయడంతో పాటు, రెండు పంటలకు అవసరమైన సాగునీటిని తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రైతుల సమస్యలను పరిష్కరించకుండా ప్రభుత్వం కాలయాపన చేయడం సరికాదని అన్నారు. రైతుల పంటలు ఎండిపోకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని, వ్యవసాయానికి అవసరమైన విద్యుత్‌ను సక్రమంగా అందించాలని, సాగునీటి విడుదలపై స్పష్టమైన చర్యలు చేపట్టాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కరెంటు కోతలపై నిలదీస్తే అరెస్టులా?

మహాదేవపూర్ : కరెంటు కోతలపై ప్రభుత్వాన్ని నిలదీస్తే అరెస్టులు చేయడం దారుణమని బీఆర్ఎస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన పవర్ ప్లాంట్ల ముట్టడి కార్యక్రమంలో పాల్గొనకుండా మహాదేవపూర్ మండల నాయకులు శ్రీపతిబాపు, కేదారి గీత, అలీం ఖాన్, కూరతోట శ్రీహరి, చిల్ల కుమార్‌ను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే గొంతును అణచివేయడమే ప్రభుత్వ విధానమా అని ప్రశ్నించారు. రైతులకు 24 గంటల నాణ్యమైన విద్యుత్ అందించడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. గత ప్రభుత్వ హయాంలో నిరంతర విద్యుత్‌తో రైతులు సంతోషంగా ఉన్నారని, ప్రస్తుతం విద్యుత్ కోతలతో పంటలు ఎండిపోయే పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం, బొగ్గు నిల్వలపై ప్రభుత్వం చెబుతున్న కారణాలు కుంటి సాకులేనని విమర్శించారు. రైతులను ఇబ్బందులకు గురిచేయకుండా వెంటనే నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.






printed and published by Rapolu Lingaswamy,onbehalf of printed at SMILYS ONLINE 6-7-48, Vanasthali Puram Shoping Complex, Dist:Rangareddy,stete:Telangana Editor: Rapolu Lingaswamy.pone:9908103501, PRGI NO:TGTEL/26/A6501 Email: rapolulingaswamy01@gmail.com